ప్రెస్ రిలీజ్ తేది.**15-07-2020**

ఆగష్టు,15 లోగా రైతు వేదికల నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు డాక్టర్ ఎ.శరత్ రైతు వేదికల నిర్మాణ ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు.

బుధవారం నాడు జనహిత భవన్‌లో కామారెడ్డి డివిజన్ సంబంధించి రైతు వేదికలను నిర్మిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు, పంచాయితీ రాజ్ ఇంజనీర్లతో రైతు వేదికల నిర్మాణ పనులను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఆగష్టు,15 లోగా నిర్మాణాలు పూర్తి చేసిన ఏజెన్సీలను సత్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతు క్షేమం కోసం, రైతుకు వెన్నుదన్నుగా సలహాలు, సూచనలు అందించేందుకు నిర్మిస్తున్న రైతు వేదికలను త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని తెలిపారు. నిర్మాణంలో, మెటీరియల్ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. పంచాయితీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రతిరోజూ పర్యవేక్షణ చేస్తూ ఏరోజు కారోజు ప్రగతి నివేదికలు పంపాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు పి.యాదిరెడ్డి, కామారెడ్డి ఆర్‌డిఓ నరేందర్, పంచాయితీరాజ్ ఇఇ సిద్దిరాములు, ఏజెన్సీ నిర్వాహకులు, డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

==================జిల్లా పౌర సంబంధాల అధికారి, కామారెడ్డి గారిచే జారీ చేయనైనది.